**21T & 22T**

# SSC PUBLIC EXAMATINATIONS 2025 - 26
# SOCIAL STUDIES

**(TELUGU VERSION)**

**Time : 3 Hours 15 Minutes** | **Max. Marks : 100**

**సూచనలు :**

1. **3** గం॥ **15** నిమిషాలలో **15** నిమిషాలు ప్రశ్నాపత్రమును చదువుటకై కేటాయించబడినది.
2. అన్ని సమాధానములు మీకివ్వబడిన సమాధాన పత్రములోనే రాయవలెను.
3. ఈ ప్రశ్నా పత్రంలో మొత్తం **4** విభాగాలు మరియు **33** ప్రశ్నలు ఉండును.
4. **నాలుగవ** విభాగంలోని ప్రశ్నలకు మాత్రమే **అంతర్గత** ఎంపికకు అవకాశం కలదు.
5. **అన్ని** సమాధానములు **స్పష్టంగాను, చక్కగాను** వ్రాయవలెను.

## SECTION–I (12 × 1 =12)

**సూచనలు :** 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2) ప్రతి ప్రశ్నకు *1* మార్కు

1. క్షీణత ఆధారంగా వనరులను ఇలా వర్గీకరించవచ్చు.
   ఎ) జీవ-నిర్జీవ
   బి) పునరుత్పాదక-పునరుత్పాదకం కాని
   సి) సంభావ్యత- అభివృద్ధి చెందిన
   డి) పైవి ఏవీ కావు
2. భారత భౌగోళిక విస్తీర్ణంలో అడవుల శాతం ఎంత ?
3. క్రింది వాటిలో బాక్సైట్‌ను ముడివనరుగా ఉపయోగించే పరిశ్రమ ఏది ?
   ఎ) అల్యూమినియం
   బి) సిమెంట్
   సి) పేపర్
   డి) స్టీలు
4. “యంగ్ ఇటలీ” అనే రహస్య విప్లవ సంఘాన్ని స్థాపించినది ఎవరు ?
5. "UNOP" ని విస్తరించుము.
6. సహాయ నిరాకరణోద్యమం ఏ సం॥లో జరిగింది ?
7. ఈ క్రింది వాటిలో భారతదేశానికి చెందిన బహుళజాతి సంస్థ ఏది ?
   ఎ) ఇన్ఫోసిస్
   బి) ఫోర్డ్ మోటార్ఎస
   సి) గూగుల్
   డి) శామ్ సింగ్
8. భిన్నమైనది ఏది ?
   ఎ) లఢక్
   బి) పుదుచ్చేరి
   సి) ఆంధ్రప్రదేశ్
   డి) ఛండీఘర్
9. ఈ క్రింది వాటిలో జాతీయ పార్టీ ఏది ?
   ఎ) బి.జె.పి.
   బి) టి.డి.పి
   సి) జనసేన
   డి) డి.ఎమ్.కె
10. మానవాభివృద్ధిలో భారతదేశం కంటే మెరుగైన స్థానంలో ఉన్న పొరుగుదేశం ఏది ?
   ఎ) బంగ్లాదేశ్
   బి) శ్రీలంక
   సి) నేపాల్
   డి) పాకిస్థాన్

11. మొదటి జత ఆధారంగా రెండవ జతను పూరించండి.
    ఎ) వ్యవసాయం – రాష్ట్ర జాబితా
    బి) వివాహం –

12. ఈ క్రింది దేశాలను వాటి స్థానం ఆధారంగా తూర్పు నుండి పడమరకు అమర్చండి.
    ఈజిప్టు, చైనా, ఇంగ్లాండ్, జపాన్

**SECTION - II** **(8 × 2 = 16)**

**సూచనలు :** 1) *అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.*

2) *ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.*

13. ఉత్పాదకత అనగా ఏమిటి ?

14. పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు సమాధానం రాయండి. పటం దేనిని తెలియజేస్తుంది ?




భారతదేశం : జాతీయ రహదారులు

15. G-77 దేశాలు అనగా ఏమిటి ?

16. ప్రపంచీకరణ అనగా  ఏమిటి ?

17. గ్రామ సభ యొక్క ఏవైనా రెండు విధులేవి ?

18. "మహిళలు ప్రస్తుతం చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు." దీనిని సమర్థిస్తూ ఏవైనా రెండు వాదనలు పేర్కొనండి.

19. "ప్రపంచీకరణ ప్రభావం అంతటా ఒకే రకంగా లేదు." వివరించండి.

20. నీవు వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్‌లో సభ్యునిగా ఊహించుకొని వినియోగదారులకు ఎలా సహాయపడగలవు ?

**SECTION-III** **(8 × 4 = 32)**

**సూచనలు :** 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు *4* మార్కులు.

21. క్రింది భారతదేశ పటంలో గుర్తించబడిన ప్రాంతాలను, క్రింద ఉన్న వాటితో అనుసంధానం చేయండి.

ఎ) జాతీయ పార్క్

బి) వన్యప్రాణి సంరక్షణ కేంద్రం



22. మనం ఖనిజ వనరులను ఎందుకు సంరక్షించుకోవాలి ?

23. ఇచ్చిన సమాచారాన్ని చదివి వ్యాఖ్యానించండి.

1830 లలో గెసిప్పి మాజినీ ఏకీకృతమైన ఇటాలియన్ రిపబ్లిక్ కొరకు ఒక సమన్వయంతో కూడిన  కార్యక్రమాన్ని రూపొందించాలని కోరాడు. అతడు తన లక్ష్యాలను ప్రచారం చేయడానికి 'యంగ్ ఇటలీ' అనే రహస్య సంఘాన్ని స్థాపించాడు. 1831–1848లో వచ్చిన విప్లవాత్మక తిరుగుబాట్లు విఫలమవడంతో యుద్ధం ద్వారా ఇటలీ రాష్ట్రాలను ఏకీకరణ చేసే బాధ్యత సార్డీనియా–పీడ్మాంట్ పాలకుడైన కింగ్ విక్టర్ ఇమ్మానుయేల్–2 పై పడింది. ఈ ప్రాంతంలోని పాలకవర్గాలకు ఏకీకృత ఇటలీ రూపంలో ఆర్థిక అభివృద్ధి, రాజకీయ ఆధిపత్యాలకు అవకాశం ఉన్నట్లుగా కనిపించండి.

24. 19వ శతాబ్దపు ఐరోపాలోని కొంతమంది పారిశ్రామికవేత్తలు యంత్రాల కంటే చేతిపనికి ఎందుకు ప్రాధాన్యత ఇచ్చారు. విశ్లేషించండి.

25. భారతదేశంలో లౌకిక వాదాన్ని బలపరిచే ఏవైనా రెండు వాదనలు తెలపండి.

26. ప్రజాస్వామ్యం జవాబుదారీ, బాధ్యతాయుతమైన మరియు చట్టబద్ధమైన ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటుచేస్తుంది. తెలియజేయండి.

27. ఇవ్వబడిన సమాచారాన్ని బార్‌గ్రాఫ్‌లో చూపించండి.

**హర్యానా, కేరళ మరియు బీహార్ రాష్ట్రాల కొన్ని తులనాత్మక గణాంకాలు**

| రాష్ట్రం | అక్షరాస్యత శాతం % (2017-18) |
|---|---|
| హర్యానా | **82** |
| కేరళ | **94** |
| బీహార్ | **62** |

**28.** ఏ ఏ మార్గాల ద్వారా వినియోగదారులు తమ సంఘీభావాన్ని తెలియజేయగలరు ?

**SECTION – IV** **(5 X 8 = 40)**

**Note :** 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

3) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు.

4) 33వ ప్రశ్నలో A మరియు B (భారతదేశ పటము మరియు ప్రపంచ పటము) రెండింటికీ విడివిడిగా జవాబు ఇవ్వవలెను.

29. A) దేశంలోని ప్రధాన ప్రాంతంలోని నీటికొరత ఉంది. ఉదాహరణలతో వివరించండి.

(లేదా)

B) భారతీయ వ్యవసాయంపై పారిశ్రామికీకరణ ప్రభావాన్ని వివరించండి.

30. A) క్రింది పేరాగ్రాఫ్ చదివి, వ్యాఖ్యానించండి.

1922 ఫిబ్రవరిలో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు. చాలాచోట్ల ఉద్యమం హింసాత్మకంగా మారుతోందని, పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమయ్యే ముందు సత్యాగ్రహులకు సరైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్‌లో కొంతమంది నాయకులు సామూహిక పోరాటాలతో విసిగిపోయి, 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పడిన ప్రావిన్స్‌లలో కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొనాలని అనుకున్నారు. కౌన్సిల్‌లో బ్రిటిష్ విధానాలను వ్యతిరేకించవచ్చనీ, సంస్కరణం కోసం కౌన్సిల్‌లో వాదించవచ్చని కౌన్సిల్‌లు నిజంగా ప్రజాసామ్యయుతంగాలేవని కూడా నిరూపించవచ్చని భావించారు. సి.ఆర్. దాస్, మోతీలాల్ నెహ్రూ కౌన్సిల్ రాజకీయాలకు తిరిగి రావాలని వాదించటానికి కాంగ్రెస్‌లోనే స్వరాజ్య పార్టీని స్థాపించారు. జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి యువ నాయకులు పూర్తి స్వతంత్రం కోసం మరింత పెద్ద ఎత్తున తీవ్రమైన ఆందోళనలు చేయాలని పట్టుబట్టారు.

(లేదా)

B) 18వ శతాబ్దపు ఐరోపాలోని కొందరు వ్యక్తులు ముద్రణా సంస్కృతి చైతన్యాన్ని తీసుకు వస్తుందని, నిరంకుశత్వాన్ని అంతం చేస్తుందని ఎందుకు భావించారు ?

31. A) పట్టికను జాగ్రత్తగా చదివి, ఖాళీగా ఉన్న గడులను గణాంకాలతో ఎందుకు భావించారు ?

**వివిధ రంగాల్లో గల కార్మికులు (మిలియన్లలో)**

| రంగం | వ్యవస్థీకృత | అవ్యవస్థీకృత | మొత్తం |
|---|---|---|---|
| ప్రాథమిక | 1 | 231 | 232 |
| ద్వితీయ | 41 | 74 | 115 |
| తృతీయ | 40 | 88 | 128 |
| మొత్తం | 82 | 393 | 475 |
| మొత్తం శాతం | 17 | 83 | 100% |

i. వ్యవసాయంలో అవ్యవస్థీకృత పనిచేసే వారి శాతం ఎంత ?

ii. వ్యవసాయం ఒక అవ్యవస్థీకృత రంగ కార్యకలాపమని మీరు అంగీకరిస్తారా ? ఎందుకు ?

iii. దేశం మొత్తాన్ని పరిశీలిస్తే భారతదేశంలో __________ % మంది కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో ఉన్నట్లు మనం గుర్తించవచ్చు.

iv. భారతదేశంలో __________ % మంది కార్మికులకు మాత్రమే రంగంలో ఉపాధి అందబాటులో ఉంది.

(లేదా)

B) పేదల కోసం SHG ల ఏర్పాటు వెనుక ఉన్న ప్రాథమిక ఆలోచన ఏమిటి ర? మీ స్వంత మాటలలో వివరించండి.

32. A) ఆధునిక ప్రజాస్వామ్యాల్లో అధికార విభజన యొక్క వివిధ రూపాలు ఏవి ? వీటిలో ఒక్కొక్కదానికి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.

(OR)

B) రాజకీయ పార్టీలు ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏవి ?

33. **A) క్రింది ప్రాంతాలను ఇవ్వబడిన అవుట్‌లైన్ మ్యాప్‌లో గుర్తించండి.**

1) థార్ ఎడారి
2) చెన్నై
3) హైదరాబాద్
4) గౌహతి

**(లేదా)**

5) ఢిల్లీ
6) మహారాష్ట్ర
7) గోదావరి నది
8) ఛోటానాగపూర్ పీఠభూమి

**B) క్రింది ప్రాంతాలను ఇవ్వబడిన ప్రపంచ పటంలో గుర్తించండి.**

1) జపాన్
2) మధ్యధరా సముద్రం
3) నైజీరియా
4) అమెరికా

**(లేదా)**

5) బెల్జియం
6) దక్షిణాఫ్రికా
7) బంగ్లాదేశ్
8) బ్రెజిల్